
గోవిందరాజు సీతాదేవి



# ఈ కాలపు పిల్లలు ఇంతే

"పోష్ట్" అన్న కేకకి వాలు కుర్చీలో పడుకుని పేపరు చూస్తున్న రామూర్తిగారు చప్పునలేచి కూర్చున్నారు. ఆయనకి కాస్త దూరంలో కూర్చుని బియ్యంలో రాళ్ళు మట్టిగడ్డలూ యేరుతున్న ఆయన భార్య రత్నమాణిక్యం కూడా బియ్యం ఏరటం ఆపి వీధివాకిలి వైపు చూసింది.

"ఏమండీ పోష్ట్‌మేను మనవాకిట్లో కదూ కేకపెట్టిండీ" అంది.

"నేనూ అలాగే అనుకున్నాను. కానీ కాదులా వుంది. పక్కయింటి వాళ్ళగేటు శబ్దమవుతోంది."

"వూ.... వాళ్ళకి యెక్కడనించి వస్తాయోగానీ వుత్తరాలు ప్రతిరోజూ వస్తూనే వుంటాయి."

"వాళ్ల అబ్బాయికార్డూమం వేస్తూంటాడుట. బహుశా అవి తిరిగి వస్తూంటాయేమో" అంటూ నవ్వారు రామూర్తిగారు.

"ఆ విషయం యేమోగాని మీరు, అమ్మాయి రాసే వుత్తరం కోసం ఆరు రోజులుగా యెదురు చూస్తున్నారు. ఆ వుత్తరంరాదు. మీరు ఆఫీసుకి వెళ్లరు. అయినా అమ్మాయికి బుద్ధి వుండక్కర్లా. తన వుత్తరం కోసం మనం వెయ్యికళ్లలో యెదురు చూస్తూంటాం అని మిమ్మల్ని అంటామనగాని నాకూ లోపల యేదో దిగులుగా వుందండీ."

"దిగులెందుకే వెర్రిముఖమా! ఈ కాలంలో ప్రతి ఆడపిల్లా యింతే. నవ మాసాలూ మోసి కని పాలిచ్చి పెంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ డిగ్రీ చదువులు చెప్పించేంతవరకూ మాత్రం అమ్మా నాన్నా చెల్లి తమ్ముడూ అంటూ ప్రేమ ఒలకబోసేస్తారు. ఈ పిల్లకి పెళ్ళి చేస్తే ఈ ఇంటినీ ఇక్కడున్న వాళ్ళనీ వదిలి వెళ్ళి మొగుడితో కాపురం చేస్తుందా! అన్నంత అనుమానం కలుగుతుంది. కానీ ఆ మూడుముళ్లూ పడగానే రాజకీయ నాయకులు యెలక్షన్‌లు కాగానే ప్రజలని మర్చిపోయినట్లుగా ప్లేటు ఫిరాయించేస్తారు.

మా ఇల్లూ మా ఆయనా అంటూ, మన సుమిత్రా అంతేమరి"

'అంతేనంటారా'

"అంతేగాక మరెంత మనం గుర్తుకి వస్తే యిన్నాళ్ళు నా వుత్తరానికి జవాబు రాయకుండా వుంటుందా"

'అవునులానే వుంది'

రత్నమాణిక్యం మళ్ళీ బియ్యంలో రాళ్ళు యేరుకోసాగింది.

'పాడు బియ్యం. కిలో బియ్యంలో పావుకిలో రాళ్ళే వున్నాయి.'

ఏరిన రాళ్ళని చూస్తూ కోపంగా అంది.

"రత్నం విసుక్కోకు. జరుగుతూన్న ఈ కాలమే మంచిదేమో! యెందుకంటే కిలో బియ్యంలో పావుకిలో యే రాళ్ళు కలుపుతున్నారు. యింకా ముందుముందు కిలో రాళ్ళలో పావు కిలో బియ్యం కలిపి మన ముఖాన పోసినా ఆశ్చర్యపోనక్కర లేదు ఏమంటావ్?"

'అదీ నిజమే మరి'

"పోష్టుమేనూ వెళ్ళిపోయాడు. ఈ రోజన్నా ఆఫీసుకి వెడతాను."

"వెడుదురుగాని కాసేపు కూర్చోండి. ఈ కాసిని బియ్యం యేరగానే కాస్త 'టీ' చేసి యిస్తాను. తాగి వెడితే నిద్రమత్తు వుండదు."

"అలాగే కానివ్వు. నువ్వు టీ యిస్తానంటే నా కాళ్ళు కదులుతాయా. త్వరగా బియ్యం యేరటం కానీయి"

"అలాగే కానీ కబుర్లేమన్నా చెప్పండి నా పని త్వరగా అవుతుంది"

రామూర్తిగారు నవ్వారు.

రత్నమాణిక్యమ్మ నవ్వేసింది.

ఆ తర్వాత రామూర్తిగారు కబుర్లు ప్రారంభించారు.

"రత్నం సుమిత్ర పెళ్ళి చేసేసి వాలు కుర్చీలో విశ్రాంతి తీసుకుంటూన్న నన్ను చూసి నా స్నేహితులు కొందరు లోగ అసూయ పడిపోతున్నారు. వాళ్ల పిల్లలకి నాలా పెళ్ళి చేయలేక పోతున్నామే అని. కానీ మన అప్పులబాధ వాళ్ళకి యేం తెలుసు. నేను పైకి యెవరికీ చెప్పనుగనుక వాళ్ళకేం తెలియదు."

"నిజం ఇరుగుపొరుగు అమ్మలక్కలు నన్నూ యిలానే అంటూనేవుంటారు. మీ సుమిత్ర ప్రేమించానంటూ రత్నంలాంటి అబ్బాయిని వెతుక్కుంది గనుక తేలిగ్గా పెళ్లి చేశారు అని. సుమిత్రా అతనూ ఎంత ప్రేమించుకున్నా పెళ్లి విషయం వచ్చేసరికి అతను వాళ్ల తల్లిదండ్రుల మాటే విన్నాడని వీళ్ళకేంతెలుసు. తాళి బొంగరం లేకున్నా పదివేలిచ్చి కాళ్ళు కడిగి ముత్యంలాంటి పిల్లనిచ్చాం."

"రత్నం, జరిగినది పెళ్ళి. పెళ్లిళ్లు స్వర్గంలో జరుగుతాయంటారు. అవియెలా జరిగినా విచారించకూడదు."

"నా ముఖం మొదటినుంచి మీరిలా అనేగా చేసింది."

రత్నమ్మ బియ్యం యేరటం పూర్తిచేసి లేచి లోపలికి వెళ్లింది, స్టవ్ వెలిగించి నీళ్ళు పడేసింది 'టీ' కి.



రామూర్తిగారు కళ్లు మూసుకుని వాలు కుర్చీలో వెనక్కి వాలారు. ఆయన మనసు ఆరు నెలల వెనక్కి వెళ్లిపోయింది.

సుమిత్ర బి.ఏ. పూర్తి చేసినప్పటినుంచీ పెళ్లి చేయాలని పెళ్లి కొడుకులని వెతక సాగాడు. ఏ వరుడూ నచ్చలేదింకా. ఒక రోజు తనాఫీసుకి అనుకోకుండా శెలవు రావటంలో స్నేహితులు బలవంతం చేస్తే తప్పనిసరికి మార్నింగ్ షోకి వెళ్ళాడు. తాము వెళ్ళేసరికి సినీమా ప్రారంభం అయింది. చీకట్లో తడుముకుంటూ వెళ్ళి కుర్చీల్లో కూర్చున్నారు.

సినీమా యేం బాగాలేదు. అందుకే విసుగ్గావుంది. హాయిగా ఇంటికి వెళ్ళివుంటే రత్నం యే టిఫెనన్నా చేసి వేడిగా 'టీ' యిచ్చేది. అనుకుంటూ ముందువరసల్లో కూర్చున్న వాళ్ళనీ తనవరసలో కూర్చున్న వాళ్ళనీ చూడసాగాడు.

"రామూర్తీ ఆ ముందువరసలో కుడివైపుగా కూర్చున్న అమ్మాయి మీ సుమిత్రలా వుంది. ఆమె పక్కనున్న యువకుడు యెవరయ్యా."

సాంబశివం అనేవరికి రామూర్తికి మతిపోయినట్లు అయింది. తనూ పరీక్షగా చూస్తూ 'అవ్వు మా సుమిత్ర కాదు' అన్నాడు.

సాంబశివం యింకేం మాట్లాలేదుగాని రామూర్తికి మనసు మనసులోలేదు. మిగతా సినీమా సరిగ్గా చూడనేలేదు. సినీమా పూర్తి అయిన తర్వాత లైట్లు వెలిగాయి, ఆ అమ్మాయి లేచింది.

సందేహంలేదు తన కూతురుసుమిత్ర.

సాంబశివంముందు తల యెత్తలేసం

అవమానంగా అన్పించ సాగింది. అమాయకంగా కబుర్లుచెప్తూ జోకులు పేలుస్తూ ఆడుతూ పాడుతూ అల్లరిచేసే వంధొమ్మిదేళ్ళ సుమిత్ర తనింకా చిన్న పిల్లే అనుకో సాగాడు కానీ సుమిత్ర యెవరో యువకుడితో మార్నింగ్‌షోకి రావటం ఇలారావటానికి దానికంత ధైర్యం యెలావచ్చింది. యెక్కడనించి వచ్చింది అన్నదే తన ఆలోచన, వెంటనే గుర్తుకొచ్చింది తన కూతురి వయసు. అంతే మనసుని వుగ్గపట్టుకుని ఇల్లు చేరాడు. యేమీ యెరగనట్లు స్నేహితురాలి ఇంటికి పేత్తనానికి వచ్చినట్లు వచ్చి కూనిరాగాలు తీస్తున్న కూతుర్ని శాంతంగా పిలిచాడు,

"ఎక్కడికి వెళ్ళావమ్మా" మెల్లగానే అడిగాడు. తను వుంచుకున్న రెడీమేడ్ జవాబు యిచ్చేసింది సుమిత్ర.

"అబద్ధాలు చెప్పకూడదు అని నీకు తెల్సుననుకుంటాను నువ్వు మార్నింగ్ షోకి వెళ్లావు. నీవెంట వచ్చిన ఆగళ్ళ షర్టు కుర్రాడు యెవరు?"

ఆవేశాన్ని అణుచుకుంటూ అడిగాడు.

'నాన్నా....మీరు....'

"చూశానుగానీ చెప్పు. అతను యెవరు' నీకెలా పరిచయం అయింది అతనితో, చెప్పు: ఎన్నాళ్ళనుంచి తిరుగుతున్నారూ."

.... .... ....

"సుమిత్రా చెప్పమ్మా.... నాకుకోపం రాకముందే చెప్పు"

సుమిత్ర వణక సాగింది. వళ్ళంతా చెమట పట్టేస్తోంది. యీ విషయం తండ్రికి త్వరగా తెలుస్తుందని వూహించని సుమిత్ర గాభరాపడుతోంది,

"చెప్పు, త్వరగా చెప్పు"

"నాన్నా ఆరు నెలల క్రితం అద్దెకి పుస్తకాలు తెచ్చుకునే షాపుతో పరిచయం అయింది అప్పారావుతో. అతనూ నాలాగే పుస్తకాలు కొని చదివేవాడు అతనికీ నాకు నచ్చిన నవలలే నచ్చుతాయి అనేవాడు. నాకు నచ్చిన సినిమాలే అతనికీ యిష్టం అనేవాడు. అలా అలా పరిచయం పెరిగింది, మూడు నెలల క్రితం నుంచీ మూడు మార్నింగ్ షోలు చూశాం. మూడు సార్లు హోటల్‌కి వెళ్లాం. అతనికి తల్లి తప్ప తండ్రి లేడట. అన్నలుతప్ప అక్కచెల్లెళ్ళులేరట. డిగ్రీ తప్ప ఉద్యోగం లేదట."

"అతనితో కల్సి నువ్వు అలా తిరగడంలో వుద్దేశ్యం ఏమిటి?"

"ప్రేమించుకున్నాం పెళ్ళి చేసుకుందాం అనుకున్నాం"

'వుద్యోగం లేదుగాని'

'ఒస్తుంది నాన్నా'

కూతురు తన ముందు నిలబడి నిర్భయంగా

'మేం ప్రేమించు కున్నాం నాన్నా' అనగలిగిందంటే ఆ ధైర్యం యెక్కడి నుంచి వచ్చింది! మనసు కుతకుతా వుడికి పోతూంది.

'వెళ్ళిపో' అని అరిచినట్లే అన్నాడు.

సుమిత్ర వెళ్ళిపోయింది.

భార్యని పిలిచాడు

సుమిత్ర ఇంట్లోనించి బైలుకు అడుగు పెట్టనీయకు. అలా జరిగిందా నీ ప్రాణం తీస్తాను' అన్నాడు.

*With best compliments :*

TELEX : 659:- RUBY

TEL. SHOP 22 30 46
RES. 224034

**Chaganlal Jewellers**

Abid Road, Hyderabad

రత్నమాణిక్యమ్మ గడగడ లాడి పోయింది. సుమిత్ర ఖైదీ అయిపోయింది అప్పారావు దేవదాసులా మారాడు. రామ్మూర్తిగారింటి చుట్టూ ప్రదక్షిణలు చేయసాగాడు. ఓరోజు రామ్మూర్తిగారి కంట పడ్డాడు.

రామ్మూర్తిగారి అప్పారావు షర్టుపట్టుకుని గుంజి అడిగాడు.

"వుదోగ్యం లేదు సద్యోగం లేదు నీకు పెళ్ళికావాలా అప్పారావ్' అని గద మాయించాడు.

వుద్యోగం వచ్చిన తర్వాత ప్రేమించేందుకు 'రహస్యంగా' మార్నింగ్ షో లు చూసేందుకూ టైమెక్కడ మిగులుతుందండీ. అందుకని ఈ ఖాళీ టైముని యిలా లాగించేద్దామనీ....యింతకీ మీరెవరునన్ను నిలదీసేందుకూ' రామ్మూర్తిగారి చేతిలోనించి షర్టులాక్కునే ప్రయత్నం చేస్తూ నిర్లక్ష్యంగా తల ఎగరేశాడు.

"వెధవ సినిమాలు చూసి తలెగరేయాటాలు యెక్కువై పోయాయి యీ కాలం కుర్రవెధవలకి"

హీరోయిన్ తలితండ్రులు విలన్‌లలా ప్రవర్తిస్తూంటే మరి మేం యేం చేయాలి చెప్పండీ అవన్నీ సరేగాని మీకు సుమిత్ర తండ్రి తెలుసా" అడిగాడు.

"తెలుసుగానీ యెందుకూ"

'ఆయనతో మాట్లాడాలి'

'ఆయన్ని నేనే- మాట్లాడు'

'అమ్మబాబోయ్....మీరా' అప్పారావు రామ్మూర్తికి కోపం వచ్చింది

'పిరికి వెధవలా వున్నాడు. వీడికా సుమిత్ర నిచ్చేది ఛీఛీ' అనుకున్నాడు.

పారిపోయిన అప్పారావు మరో నాలుగు రోజులకి తల్లిని వెంటబెట్టుకుని మరీ వచ్చాడు.

ఆ యిద్దరినీ చూస్తూ అనుకున్నారు రామ్మూర్తిగారు

'ఓరి సిద్ధైర్యం మండా' అని.

అప్పారావు తల్లి సూటిగా మాట్లాడేసింది

''అబ్బాయి మీ అమ్మాయిని కావాలని అనుకున్నాడు గనుక పదివేలు కట్నంలో సరిపుచ్చుకుంటాను. ఏ మంటారు''

రామ్మూర్తిగారి నోట్లోనుంచీ మాట రావటం లేదు.

''మీ అబ్బాయికి వుద్యోగం లేదుగానీ పెళ్లి కావాలా'' అన్నాడు కోపం పైకి యే మాత్రం కన్పించనీయకుండా-

''యెన్నో ఇంటర్వ్యూలకివెళ్లాడు. ఏదో ఒక ఉద్యోగం రాకపోతుందా అదేవస్తుంది కానీ మీ పిల్ల విషయం తేల్చండి. అవతల


# సీతారామాంజనేయ సంవాదము

మా తృతీయ యోగవేదాంత పూజాపుష్పం !
పార్వతీ పరమేశ్వర సంవాదఫల నిధానము
చతుర్వింశతితత్వ నిరూపణము
భక్తియోగ వేదాంత రహస్య సర్వస్వము
శ్రీ పరశురామ పంతుల లింగమూర్తి గురుమూర్తి ప్రణీతము
(శ్రీ [illegible]జల నారాయణ శాస్త్రులవారి టీకా తాత్పర్యసహిత విశేష వ్యాఖ్యలతో)

ఇందులో

సర్వాత్మ భావనవ - వైరాగ్య స్వరూపము- చతుర్వింశతితత్వము- పరమాత్మ స్వప్రకాశత్వము- ఓంకార స్వరూపాది నిరూపణలు- [illegible]ర్ణాశ్రమధర్మ వివేచనము- శ్రీ రామ మంత్ర మహాత్మ్యము- శ్రీరామచంద్ర దర్శనా సౌలభ్య సూత్రయోగము- యోగ భేదములు- అభ్యాస నియమములు- ఖేచరాదిముద్రలు- దశవిధ ప్రణవనాదములు- ఆకాశ పంచకము- మౌనజపము- మండలదర్శనము- నాడీవిభాగాదికము- షట్చక్రోద్ధారణక్రమము- యోగసిద్ధిక్రమము- మాయాస్వరూప నిరూపణము- ఈశ్వరుని విరాట్స్వరూపము- జీవబ్రహ్మైక్య విచారము- నైమిత్తిక ప్రళయ స్వరూపము మొదలగునవి సవివరణములుగా పొందుపరచబడినవి:

శ్రీ వేదం వేంకటరాయ శాస్త్రిగారి సుదీర్ఘ పీఠికతో శ్రీ బాపుగారి త్రివర్ణముఖ పత్రం అమూల్య అలంకారాలు!
డెమ్మిసైజు - ఆఫ్ క్యాలికో- అందమైన ప్లాస్టిక్ కవరుతో

## వెల రు 50-00

ఎం.ఒ ద్వారా రు 45-00లు పంపిన వారికి మిగతా రు 5-00లకే వి.పి.పి ద్వారా పంపబడుతుంది.

ప్రతులకు :

## శ్రీ అరుణా బుక్ హౌస్

**103, నారాయణ ముదలివీధి, మద్రాసు-600 001**

మా అబ్బాయితో ప్రేమించిన పిల్లలుచాలా మంది వున్నారు."

'అంటే?' రామ్మూర్తిగారు తెల్లముఖం వేశారు.

"అంటేలేదు కొంటేలేదు. ఈమాత్రం మాట అర్థం చేసుకోలేని నవ్వు.

ఆడపిల్ల పెళ్ళి యేం చేయ్యగలవయ్యా, ఆడపిల్లకి పెళ్ళి చేయటం అంటే తాలూకా ఫీసులో వుద్యోగం చేయటం అనుకున్నావా. నా మాటకి నేను చెప్తున్నాను. మావాడిని ప్రేమించిన అమ్మాయిలు చాలా మంది వున్నా మా వాడు ప్రేమించిన అమ్మాయి ఒక్కర్తే. ఆ పిల్లే సుమిత్ర. అంచేత.... మావాడికి మీ పిల్లని ఇవ్వటం యిష్టమైతే లగ్నాలు పెట్టించి సెయ్యండి. యింక నేను ఒక్క మాట మాట్లాడను." ఆవిడ నోటి మీద వేలుంచుకుంది.

రామ్మూర్తి భార్యతో ఆలోచించి సరే అన్నాడు.

అబ్బాయి అందంగా వున్నాడనే ఒక్క పాయింటే 'ప్లస్' మిగతావన్నీ మైనస్ పాయింట్లే అని మనసులో మథనపడి పోయినా సరే

మరో పదిహేను రోజుల్లో అప్పారావుకీ సుమిత్రకీ పెళ్ళి అయిపోయింది.

పెళ్ళి అయిన వేళా విశేషం కానీ మరే కారణం వల్లగానీ సుబ్బారావుకి పొరుగూరిలో ఓ కంపెనీలో ఉద్యోగం వచ్చిందని వెళ్ళిపోయాడు. అప్పారావు అలావెళ్ళిన దగ్గరనుంచీ సుమిత్ర అదోలా వుండసాగింది. అన్నం తినదు, జడవేసుకోదు. సినిమా చూడదు, స్నేహితులతో కబుర్లు చెప్పదు ఏదో దిగులుగా ముఖం పెట్టుకుని కూర్చునే సుమిత్రకి అప్పారావు నుంచి వుత్తరం వచ్చింది. ఆ వుత్తరం అందుకుని గంతులేసింది. డాన్సు చేసింది. పాటలు పాడింది. అప్పుడే పోస్టు ఆఫీసుకి తమ్ముడిని పంపి తెల్లకవరు తెప్పించి అప్పారావు అడ్రెస్ రాసి అలా పక్కన వుంచి యింక ఉత్తరం రాయాలని చెల్లెలి నోట్ బుక్కులోని పేజీలన్ని ఒక్కోటీరా యనూ చించి ముక్కలు చేయనూ యిలా రాత్రి అంతా కూర్చుని రాసిన నాలుగు పేజీలవుత్తరం కవరులోపెట్టి పోస్టుచేసింది. అంతే అటు నుంచి యిటూ యిటు నుంచి అటూ ప్రతి రోజూ కవర్లు ప్రయాణించ సాగాయి. పోస్టు మేను ప్రతిరోజూ వచ్చి సైకిల్ బెల్లు మోగించటం ఆలశ్యం- సుమిత్ర పరుగు పరుగున వచ్చేసేది. ఇలావస్తూ ఓ రోజు చీర కుచ్చెళ్లు కాళ్ళకి అడ్డుపడి బోర్లపడి గడ్డం పగిలి యింత పెచ్చువూడి దానికి "ప్లాస్టర్ పట్టీ" వేసుకుని మర్నాడు నించీ అలా పరుగున రాకుండా పోస్టుమేన్ వచ్చేసమయానికి ముందే ప్రహరీ వాకిలి దగ్గర కాపు వేయసాగింది. ఆ పోస్టుమేన్ రోజు ఒకే సమయానికి వచ్చేవాడు కాడు.

ఇదంతా చూస్తూన్న రత్నమాణిక్యమ్మ భర్తతో అనేది "ఈ కాలం పాడుగానూ యేం చోద్యమండీ, కన్న తల్లిదండ్రులం కన్పించటం లేదు గానీ నెలనాళ్ళ కాలేదు ఆ మూడు ముళ్ళు వేసి అతని కోసం యేమిటి ఈ మన సూ మతీ పోగొట్టు


దీపావళి శుభాకాంక్షలతో

# హరేకృష్ణ ఆటోమొబైల్స్

అన్ని రకముల ఆటోమొబైల్ విడి భాగములు లభించును

1-1-261/28. చిక్కడపల్లి, హైదరాబాదు - 500 020
ఫోను : 7 4 7 7 9.

కోవటం. మా కాలంలో మేం యిలా చేసేవాళ్లామా పుట్టింట్లో వున్నన్నాళ్లు "అదే స్వర్గం" అనుకుని మురిసిపోయే వాళ్ళం. ఈ రోజులు మరిరావు అని దిగులు పడేవాళ్ళం."

రామ్మూర్తిగారు నవ్వి వూరుకునేవారు. యిలా పదిహేను రోజులన్నా గడవక ముందే "ఇల్లు కుదిరింది సుమిత్రని పంపండి". అని అప్పారావు వ్రాశాడు. సుమిత్ర ఆనందం వర్ణనాతీతం,

తల్లి దగ్గరనుంచి పోపులపెట్టె దగ్గర నుంచి కాపురానికి కావసిన సామానంతా మూటకట్టుకుని తీసుకువెళ్ళిపోయింది. అలా వెళ్ళిన తర్వాత "క్షేమంగా చేరాం అమ్మనీ చెల్లాయినీ తమ్ముడినీ అడిగానని చెప్పండి నాన్నా" అని ఒక ఉత్తరం రాసింది అంతే.

రామ్మూర్తి యెన్ని వుత్తరాలు రాసినా కూతురుగానీ అల్లుడు గానీ జవాబు రాయటంలేదు. యిలా యెందుకు జరుగుతోందో అర్థం కావటంలే రామ్మూర్తిదంపతులకి.

కొత్తకాపురం గనుక సర్దుకోవటం సర్దాగా తిరగటంతో మన్నిమర్చిపోయిందా మీరేమన్నా కారణం వుందా అని పరిపరి విధాల ఆలోచిస్తూ రోజు పోస్టుమేను కోసంచూడటం తీరా అతనురావటం,తమ ఇల్లు దాటి పక్కింటి దగ్గర ఆగటం చూస్తూంటే బాధగానూ వుంది.

ఈ కాలం పిల్లలందరూ అంతే అని సరిపెట్టుకోవాలని అన్పించసాగింది.

"ఏమండీ మళ్లా నిద్రపోతున్నారా". రత్నమానిక్యమ్మ టీ కప్పు పట్టుకుని వచ్చి పిలిచే సరికి రామ్మూర్తిగారు గతంలో నించి ప్రస్తుతానికి వచ్చారు. కుర్చీలో లేచి కూర్చుంటూ భార్య చేతిలోని టీ కప్పు అందుకుని ఒక్కో గుక్కా తాగసాగారు,

పదిగంటలకి భోజనం చేసి బద్ధకంగా వాలుకుర్చీలో పడుకుని పన్నెండు గంటలు కాకుండానే వేడివేడి 'టీ' తాగుతూంటే హాయిగా తృప్తిగా అన్పిస్తూవుంటుంది. ఆయన ఆతృప్తి అనుభవిస్తూ అన్నారు.

"రత్నా పోనీ ఓసారి సుమిత్రని చూసి రానా."

"మీరెందుకూ నేను వెళ్లి వస్తానండీ. అసలు ఇల్లుకదిలి యెన్ని రోజులైందో. నేను వస్తున్నట్లుగా బస్టాండుకి సుమిత్రనీ అల్లుడినీ కల్సిరమ్మని మరీమరీ వుత్తరం రాయండి. ఏం రాస్తారు కదూ!"

"నీ కోరిక తీర్చాలని అనిపిస్తోంది గానీ రత్నా నాకూవెళ్లి సుమిత్ర కాపురం కళ్ళ కరువు తీరా చూడాలని అన్పిస్తోంది,

"భలేవారే.... పోనివ్వండి ఇద్దరం వెడదాం".

"అమ్మో యిప్పటికే యెన్నో అప్పులున్నాయి. అప్పుడే మళ్ళీ అప్పుచేద్దామా"

ఈ అప్పుల బాధ ఒక్కరోజుతో తీరేది కాదుగదా.... అయితే అయింది డబ్బు యిద్దరం వెళ్లి వద్దామండీ."

"సరే అలాగే కానీయి"

రత్నమానిక్యమ్మ ఆనందానికి అంతు లేదు. కూతురి యిష్టమైన పిండి వంటలూ పచ్చళ్ళూ తయారు చేయాలని అనుకోసాగింది.

## 2

అనుకున్న ప్రకారం అన్నీ తయారు చేసుకుని భార్యాభర్తలిద్దరూ ప్రయాణమైనారు.

"మా అమ్మాయిని చూడటానికి వూరెళుతూన్నా వదినా" అని ఇరుగు వారినీ పొరుగు వారికీ చెప్పింది రత్నమానిక్యం.

"మా కూతురి కొత్త కాపురం యెలా వుందో చూడాలని సరదాగా వుందోయ్ సాంబశివం. అందుకని వూరెళ్ళవస్తాను," అని స్నేహితుడికి చెప్పాడు,

రిక్షా పిలిచి తమ సామానులు రిక్షాలో యెక్కించబోతూండగా ఆటోవచ్చి ఆగింది. అందులోనించి సుమిత్ర దిగింది, కూతుర్ని చూడగానే తల్లిదండ్రులకి ప్రాణం లేచివచ్చింది.

"అమ్మా యిదేమిటా నువ్వు యిలా హటాత్తుగా వచ్చేశావు. నిన్ను చూడలని మేం ప్రయాణమైతే" అంది తల్లి కూతుర్ని కళ్ళ కరువు తీరా చూసుకుంటూ.

"వుత్తరమన్నా రాయకుండా యిలా హటాత్తుగా వచ్చావు ఏమిటమ్మా. అల్లుడేడి" రామ్మూర్తిగారు కూతుర్ని చూస్తూ సంతోషంలో నించి మెల్లగా బైటపడి అడిగాడు.

"వుత్తరం రాయటం అనవసరం అని రాయలేదు నాన్నా. చూడండి ఆ ఆటో వెనక మరో ఆటో వుంది. అందులో నేతీసు వెళ్లిన సామానంతా వుంది.

లోపల పెట్టించుకోండి. అరే తమ్ముడూ నువ్వు ఇంట్లోనే వున్నావా. అయితే చూడు ఆ ఆటో వాళ్ళకి డబ్బు కూడా యిప్పించి పంపేసెయ్యి" అనేసి చరచరా లోపలికి వెళ్లిపోయింది.

రామ్మూర్తిగారి నెత్తిన పిడుగుపడిన అన్పించింది.

రత్న మాణిక్యమ్మ స్థితీ అంతే.

"ఇదేమిటి" అన్నట్లుగా ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకున్నారు.


100 ml బాటిలు కొని
87 పైసలు ఆదా చేసుకోండి
'త్రివేణి' ఇంకు
ఇప్పుడు లాభకరమైన ప్యాకింగులో
100ml పాలిథీన్ బాటిల్సులో దొరుకుచున్నది.
100ml బాటిలు 1కి వెల రు. 2-80
60ml బాటిలు 1కి వెల రు 2-20
(స్థానిక పన్నులు అదనం)
ఉపయోగదార్ల లాభమునకై ప్రవేశపెట్టుచున్నాము.


తయారు చేయువారు:
కృష్ణవేణి ఇంకు ఫ్యాక్టరీ
761, తిరువత్తియూరు హైరోడ్, మద్రాసు-600081

రామూర్తిగారి తల గిర్రున తిరిగిం పోతూంది. పెళ్లికియెదిగి కుర్చున్న రెండో కుతురూ కాలేజీలో చేరటానికి సిద్ధంగా వున్న కొడుకు కళ్లలో మెదులుతున్నారు. ఆయన మనసు వుడికిపోయింది. ఆగ్రహం ముంచుకు వస్తోంది. అయినా ఆయన తన మనసుని కంట్రోలు చేసుకుని పైకి శాంతంగా వుండి పోయాడు.

## 3

రెండు రోజులు గడిచినాయి.


సుమిత్ర తనవుద్దేశం చెప్పేసింది.

"అతనికీ నాకూ సరిపడలేదు. వదిలేసి వచ్చేశాను. యింక వెళ్లను గాక వెళ్లను."

రామ్మూర్తి తనేం మాట్లాడినా ప్రయోజనం లేదని సాంబశివాన్ని పిలిచి కూతురి విషయం యేమిటో కనుక్కోమన్నాడు, ఆ అమ్మాయికి అతను యే విషయంలో వచ్చలేదో తెల్సుకోమన్నాడు. సుమిత్రకి సాంబశివం అంటే చనువే. అంకుల్ అని మట్లాడుతుంది.

సాంబశివం వెళ్లి అప్పారావుని కలుసుకున్నాడు. అప్పారావు అగ్గిలా మండిపడి సుమిత్ర అందచందాలని చూసి మోసపోయాననీ ఆపిల్లకి కాస్త కూడా ఓర్పు లేదనీ భర్తలంటా "డబ్బు" సంపాదించే యంత్రంలా చూస్తుందనీ రంకెలు వేశాడు. అలాగా అనివచ్చేశాడు సాంబశివం.

సాంబశివం సుమిత్రని కూర్చోబెట్టి అడిగాడు.




"ఏమ్మా నువ్వూ అతనూ కల్సి ఆరు నెలలుగా సినీమాలకి షికార్లకీ తిరిగి ఒకరికి ఒకరు వచ్చామనీ ఒకర్ని ఒకరం వదిలి వుండలేమనీ వదిలేసే పరిస్థితివస్తే చస్తామనీ చెప్పి మరీ పెళ్లి చేసుకున్నారే. ఆ ప్రేమ పెళ్లి అయిన మూడు నెలలన్నా నిండకుండా యేమైందమ్మా చెప్పు. అతనిలో అప్పుడునచ్చినవీ యిప్పుడు నచ్చనవీ యేమిటి"

సుమిత్ర కాసేపు బాధగా ముఖం పెట్టింది,


"అప్పారావు పెళ్లి కాకపూర్వం మంచి బట్టలేసుకునేవాడు. సినీమాలకీ షికార్లకీ తీసుకువెళ్ళేవాడు. పెళ్లి చేసుకుంటే నన్ను పువ్వుల్లోపెట్టి పూజిస్తానని కోతలుకోశాడు. అవన్నీ నిజమని నమ్మిపెళ్లిచేసుకున్నాను"


"సరే, తర్వాతవిషయం చెప్పు"

"కాపురానికి తీసుకున్న గది ఇక్కడి బాత్‌రూమంత వుంది. నీళ్ళ సైపు లేదు. కరెంటు లేదు. ఆయనకి రెండే పాంట్లు. వాటిని వుతికి యిస్త్రీ చేయమంటాడు నన్ను. ఇంట్లో మాసిన చిరిగిన లుంగీ కట్టుకుని అసహ్యంగా వుంటాడు. భర్త యిలా వుండటం ఈ కాలం అమ్మాయి యెలా భరిస్తుంది చెప్పు అంకుల్. అతను చూడటానికి యెంత అందంగా వుంటాడో ఇంట్లో అంత మడ్డిగా జిడ్డుగా వుంటాడు. నా కిష్టమైనదేదీ అతనికి యిష్టం కాదు అంటాడు. అందుకని అతనికిష్టమైనది నాకూకాదు. ప్రతి విషయంలోనూ తనేదో అధికుడిని అన్నట్లు మాట్లాడతాడు. 'భార్య' అంటే తను చెప్పినట్లుగా విని చెప్పుకింద తేలులా పడివుండాలంటాడు. అన్నీ పాతకాలంనాటి భావాలే అంకుల్. ఏవిషయంలోను మాకు ఏకాభిప్రాయం కలగడంలేదు_ కలగదు. కలుగుతుందన్న ఆశ లేదు. కనకనే ఆ నరకం నాకొద్దు అని వచ్చేశాను. అంకుల్ నాన్నకిచెప్పి నాకో వుద్యోగం వచ్చేలాచూడు. ఆ వుద్యోగం చేసుకుంటూ యిక్కడే వుంటాను"

సాంబశివం యేం మాట్లాడలేదుగానీ యిదంతా వింటూన్న రత్నమాణిక్యమ్మ ఆదిశక్తిలా విరుచుకుపడింది.

"వుద్యోగాలు మీ నాన్న జేబులో వున్నాయామ్మా.... ఒకటి తీసి నీకిస్తాడు,






అదిచేసుకుంటూ మా పరువూ మర్యాద మంటగలుపుతూ మొగుడిని వదిలేసిన కూతురుగా మా గుండెలమీద కుంపటిలా వుండువుగాని. సుమిత్రా మాకు తెలియదు నీ విషయం నువ్వు ఒక్క క్షణ యిక్కడ వుండటానికి వీలేదు వెళ్లిపో ... వెళ్లిపో" అంటూన్న భార్యని 'ఆవేశపడకు రత్నం' అంటూ రామ్మూర్తి అవతలకి తీసుకువెళ్లిపోయాడు.

సాంబశివం సుమిత్రని నచ్చచెప్పటానికి ప్రయత్నించసాగాడు. "చూడమ్మా సుమిత్రా- నువ్వూ అతనూ ఒకర్నిఒకరు ప్రేమించుకున్నాం అన్నారు. అప్పుడు ఒకర్నిఒకరు ఏం అర్థంచేసుకున్నారు? యిలాంటి సమస్యలు మీకు యెదురఅవుతాయని అప్పుడు వూహించలేదా. ఒకర్ని ఒకరు పూర్తిగా అర్థంచేసుకోవాలంటే కొన్నాళ్లు కల్సి బ్రతకాలి. భార్యాభర్తలంటే సినీమాల్లోని నాయికినాయకుల్లా వూహించుకుంటే యెలా, అలాంటిజీవితాలు కావాలి అంటే యెలాగమ్మా."

"మాకు తెల్సినవి అంతేగా అంకుల్. అలాంటివి కావాలని కోరుకోవటంలో తప్పేంవుంది."

సాంబశివం నివ్వలేక నవ్వాడు.

"సుమిత్రా మీకు కన్పిస్తున్నది సినీమాలు ఒక్కటేకాదు. మీ చుట్టూ యదార్థ ప్రపంచం యెంతోవుంది. యెన్నో కుటుంబాలున్నాయి. కష్టసుఖాలున్నాయి. యెందరో భార్యాభర్తలు కష్టసుఖాల్లోతోడూ నీడగా కల్సి బ్రతుకుతున్నారు, వీళ్లని చూడమ్మా. అసలు భార్యాభర్తలంటే ఏమిటి? నూరేళ్ళు కల్సి బ్రతకవల్సిన వాళ్లు - ఒకర్ని ఒకరు అర్థంచేసుకుంటూ అభిమానించుకుంటూ ఒకేబాటలో జంటగా నడిచే బాటసారులు లాంటివారు. అసలు జీవితం అనేది ఓ రేడియో సెట్టులాంటిది. దీనికి భర్త 'ఏరియల్' అయితే భార్య 'ఎర్తు' లాంటిది. ఈ రెండూ లేకుండా రేడియో లేదు. అలాగే జీవితములేదు. కనుక....నువ్వు నిదానంగా ఆలోచించమ్మా

సుమిత్ర జవాబు చెప్పలేదుగానీ కళ్ళలో నీళ్లు గిర్రున తిరుగుతున్నాయి. రత్నమాణిక్యమ్మ సుమిత్ర సామాను ఒక్కోటి వాకిట్లోకి గిరాటు కొడుతోంది. ఇంట్లోనించి బైట పడిపోతున్న తన సామాను వైపు పిచ్చిదానిలా చూడసాగింది. సుమిత్ర. ఆ అమ్మాయి మనసులో పెను తుఫాను వీచసాగింది. రత్నమాణిక్యం ఆఖరుగా సుమిత్ర హేండ్‌బ్యాగ్ విసిరేసింది. అది మూతి తెరుచుకుంది దానిలోనించి అప్పారావు రోజుకొకటిగా రాసిన ప్రేమ లేఖలు ఒక్కోటీ గాలికి యెగరసాగాయి. అది చూసిన సుమిత్ర చువ్వున లేచి గేటుదగ్గరకి పరుగెత్తింది. అక్కడికి వచ్చి యెంతసేపైందోగాని అప్పారావు వంగి ప్రేమ లేఖలని ప్రాణప్రదంగా గబగబా యేరుతూ తనలానే వుత్తరాలని యేరుకుంటూన్న సుమిత్ర తలకి ఢీకొట్టాడు.

'ఆబ్బ' ఇద్దరూ ఒకేసారి తలెత్తి ఒకర్ని ఒకరు చూసుకున్నారు.

'....మీ.... రా ....' సుమిత్ర ఆశ్చర్యంగా కళ్ళింత చేసుకుని చూడసాగింది.

"నువ్వా....సుమిత్రా నువ్వు యిక్కడ వుండే....వీటి వీధిపాలు చేస్తూన్నావా.... సుమీ....నీ....నీకోపమే.... వచ్చాను ...."

"నిజంగా .... నిజంగా నిజంగా...."

సుమిత్ర నమ్మలేనట్లు అతన్ని చూస్తూ వుండిపోయింది.

"సుమీ నిన్ను బాధపెట్టానని తెల్సిఅమ్మ నన్ను తిట్టింది. నీకోసం పంపించి వచ్చెయ్యి వెళ్ళిపోదాం"

వెక్కిళ్లు పెడుతూన్న సుమిత్రని అమాంతం గుండెలకి హత్తుకున్నాడు అప్పారావు. వాళ్ళిద్దరినిచూస్తూ మతిని మళ్ళీ పోగొట్టుకున్నారు. "ఈ కాలం పిల్లలు యింతే" అనుకున్నారు రామ్మూర్తి గారు. ★

కవితా వచనాలు:-

| | | |
|---|---|---|
| చరిత | : | నిత్య హారిక |
| సమాధి | : | పునర్జన్మకి పునాది |
| వజ్రాలు | : | శిలలు పూసిన పూలు |
| సంగీతం | : | స్వప్నంలో పైకెగసిన జలపాతం |
| పూలు | : | నేలకు దిగిననక్షత్రాలు |
| రాత్రి | : | గద్గద గాత్రి |
| పగలు | : | ఆవులించిన తెల్లని దిగులు |
| పాట | : | పరవశించిన మాట |
| కళ్లు | : | గుండె వాకిళ్ళు |

సౌభాగ్య

## "విశ్వశాంతి"

నవ్వకండి!
నాణెం
రెండు వైపులా
బొరుసే ఉందని
తెలీనప్పుడు
బొమ్మ
పడుతుందని
ఆశిస్తూంటే
తప్పు కాదేమో!

వాసు